తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
3 జూన్ 2026
పేజీలు - 8



## వరంగల్ కలెక్టరేట్‌లో
# అవతరణ వేడుకలు

**వరంగల్ ప్రతినిధి, జూన్ 2 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ ఆర్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసు గౌరవ వందన స్వీకారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను తెలిపి భవిష్యత్ కర్తవ్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ వై వి గణేష్ వివిధ విభాగాల అధికారులు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అవతరణ దినోత్సవ వేడుకలు

- **తెలంగాణ అమరవీరులకు ఘనమైన నివాళులు**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**





**ములుగు ప్రతినిధి, జూన్ 02(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభసందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలకు మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొంటూ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షల మేరకు ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు పారదర్శక, జవాబుదారీతనంతో మిగతా 9లో..

# దివ్యాంగుల సంక్షేమ రక్షకుడు రేవంత్ రెడ్డి

- **తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం**



**మంచిర్యాల ప్రతినిధి జూన్ 2 (జనంసాక్షి) :** తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ నుండి మంచిర్యాల జిల్లా లో వికలాంగులకు ట్రై మోటారైజడ్ స్కూటీలు, బ్యాటరీ వీల్ చైర్లు, బ్యాటరీ ట్రై సైకిళ్ళు, లాప్టాప్ లు, 5జీ స్మార్ట్ ఫోన్లు, బిజినెస్ ఎంపవర్ కార్ట్స్ ఇతర ఉపకారణాలు ను ప్రభుత్వం సలహా దారులు హార్కర వేణుగోపాల్, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావ్, కనీస వేతనాల కార్పొరేషన్ చైర్మన్ జనక్ ప్రసాద్,కలెక్టర్ కుమార్ దీపక్ తో కలసి తెలంగాణ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య జిల్లా సంక్షేమ శాఖ అధికారి రావుఫ్ ఖాన్ అధ్యక్షతన పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా దివ్యాంగుల పెద్దన్న, వికలాంగుల సంక్షేమ అభివృద్ధి ప్రధాత రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందని రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ.... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్, శాఖ అధికారుల సహకారంతో దివ్యాంగుల సంక్షేమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. కోర్టు ఉద్యోగాలు లో 4 శాతం రిజర్వేషన్ ఉన్నత విద్యలో 5 శాతం రిజర్వేషన్ నిరుద్యోగులు కోసం జాబ్ పోర్టల్ ఏర్పాటు చేసి వందల మంది దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలు. దివ్యాంగులు దివ్యాంగులను పెండ్లి చేసుకుంటే కల్యాణ లక్ష్మి తో పాటు అదనంగా 2 లక్షలు రూపాయల ప్రోత్సాహకం దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలను పునప్రారంభించి ఈరోజున 11 వేల దివ్యాంగుల సంఘాలు ఏర్పడటానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దివ్యాంగులను ప్రోత్సహించి దాదాపు 80 వేల మంది పొదుపు చేసుకునేలా ఆర్థికంగా ఎదిగే దిశగా నడిపించడం దివ్యాంగుల కార్పొరేషన్ లో పనిచేసే దివ్యాంగ ఉద్యోగులకు 2010 పీఆర్సీ, 2015 పీఆర్సీ, 2020పీఆర్సీ అమలు దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగులకు 40 శాతం వైకల్యానికి ట్రై మోటారైజడ్ స్కూటీలతో పాటు బ్యాటరీ ట్రై సైకిళ్ళు, ఇన్నోవేటివ్ బ్యాటరీవీల్ చైర్లు,బ్యాటరీ వీల్ చైర్లు, బిసినెస్ ఏంపవర్ కార్ట్స్, బిసినెస్ ఆటోస్, అంద విద్యార్థుల కొరకు హై ఎండ్, లో ఎండ్ ల్యాప్ టాప్ లు, ట్యాబ్ లు, ఉన్నత విద్య అభ్యసిస్తున్న శారీరక దివ్యాంగులకు అమలు చేయడం, బధిరుల కోసం 5జీ స్మార్ట్ ఫోన్లు, వినికిడి యంత్రాలు, చేతి కర్రలు, సంకకర్రల పంపిణీ కొరకు ప్రత్యేక శిబిరాలు సహాయ ఉపకరణాలకు సంబందించి గత ప్రభుత్వంలో ఉన్న నిబంధనలు 20కి పైగా తొలగించి సులభతరం రాష్ట్ర వ్యాప్తంగా 1000 మందికి పైగా కిరాణం షాప్ నడుపుకునే వారు, టైలరింగ్ చేసే వారు, ఫోటో గ్రాఫర్ గా ఇలా అనేక వృత్తులు చేసుకునే వారు లబ్ది పొందారు. మహిళ సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ సహాయంతో శాఖ ప్రధాన కార్యాలయంలో 16 మంది దివ్యాంగ అమ్మాయిలకు ఉపాధి లభించిందన్నారు. రాష్ట్రంలోని దివ్యాంగుల సంక్షేమం దిశగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మంత్రివర్గం, అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో అనేక పథకాలు అమలు చేస్తూ దివ్యాంగుల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- **రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**
- **32వ డివిజన్లో ఇందిరమ్మ గృహప్రవేశం**

**వరంగల్ ఈస్ట్, జూన్ 02 (జనం సాక్షి) :** రాష్ట్రంలో నిరుపేదలైనటువంటి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిర ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని 32 డివిజన్ లో గడ్డల స్రవంతి ఏకాంబరం దంపతులకు సంబంధించిన ఇందిరమ్మ గృహప్రవేశానికి మంత్రి సురేఖ తోపాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే రోజు లక్ష ఇందిరమ్మ గృహాలను ప్రారంభించుకోవాలని సూచించినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి వచ్చేటువంటి డబ్బులే కాకుండా గృహవాసులు మరికొన్ని డబ్బులు ఖర్చు పెట్టి ఎంతో చక్కగా గృహాలను నిర్మించుకుంటున్నారని అన్నారు. ఇంకా నిర్మాణంలో ఉన్నటువంటి ఇందిరమ్మ గృహాలను త్వరగా పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, మాజీ కార్పొరేటర్ పల్లం పద్మ, మాజీ కార్పొరేటర్ కత్తెరసాల వేణుగోపాల్ తోపాటు స్థానిక నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలోనే బంగారు తెలంగాణ

### బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ దత్తు మూర్తి



**తాండూర్, జూన్ 02( జనం సాక్షి)**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను తాండూరు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం రోజున తాండూర్ మండల కేంద్రంలోని ఐబి లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్ దత్తు మూర్తి జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల పోరాటాల తర్వాత తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష నెరవేరిందన్నారు. తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ దిశగా నడిపించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దత్తు దొర, ఎలుక రామచందర్, ఎం శ్రీరాములు, బోనగిరి చంద్రశేఖర్, జాడి పోషం,చింటు, అబూసాదు, వినాయక్ రావు, బాబుఖాన్, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో ఎగిరిన జాతీయ జెండాలు

### ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చెన్నారావుపేట, జూన్ 2 ( జనం సాక్షి):** ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకట సాయి శివానంద్, చెన్నారావుపేట సొసైటీ కార్యాలయం ఆవరణలో సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ, అమీనాబాద్ సొసైటీ కార్యాలయం ఆవరణలో అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మురహరి రవి, చెన్నారావుపేట మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డిలు జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే గ్రామాలలో గ్రామ సర్పంచ్ల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరిండెంట్ ఆయేషా పర్వీన్, మండల పంచాయతీ అధికారి తండ జగదీష్, ఏపీఓ అరుణ, ఈసీ కిషోర్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్, జూనియర్ అసిస్టెంట్లు అనిల్ కుమార్, షాదాబ్, డిప్యూటీ తహసిల్దార్ రజిని, గిర్దావర్లు మహమ్మద్ రషీద్, మమత, చెన్నారావుపేట సొసైటీ సీఈవో చిట్టె రవి, అమీనాబాద్ సొసైటీ సీఈఓ పులి రమేష్, పలు గ్రామాల సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రవాణా చేసే వాహనదారులకు కొత్త నియమ నిబంధనలు

### ఎస్సై పోచంపల్లి సతీష్



**చిట్యాల,జూన్ 02( జనం సాక్షి):** మండల పరిధి లోని ఇసుక క్వారీల నుండి ఇసుక రవాణా చేసే వాహనదారులకు జిల్లా యంత్రాంగం కీలక ఆదేశాలు జారీ చేసింది. మంగళవారం చిట్యాల తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ వసంత్ రావు అధ్యక్షతన ఎంపీడీఓ జయశ్రీ, ఏఎంవిఐ పాహిమ సుల్తానా, ఎస్సైపోచంపల్లి సతీష్ తో సమీక్ష సమావేశం నిర్వహించి కొత్త నిబంధనలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పాత 'ఇందిరమ్మ కూపన్లు' స్థానం లో వీ=ా ఆఫీసులో నమోదు చేసుకోవాలి అన్నారు.ట్రాక్టర్ యజమానులు తహసీల్దార్ కార్యాలయంలో ఇంజన్ నంబరు, ట్రాలీ నంబరు, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలతో నమోదు చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ చేసుకున్న ట్రాక్టర్స్ కి మాత్రమే అనుమతి కేవలం భూపాలపల్లి నియోజకవర్గం పరిధిలో ఉదయం 6:00 నుండి సాయంత్రం 6:00 వరకు మాత్రమే రవాణా చేయాలి. ప్రభుత్వ సెలవు రోజుల్లో రవాణా చేయరాదని తెలిపారు .ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధికంగా వసూలు చేసినా, పత్రాలు లేకుండా రవాణా చేసినా వాహనాలను సీజ్ చేసి కఠినమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని చిట్యాల ఎస్ఐ పోచంపల్లి సతీష్ హెచ్చరించారు.ప్రజలు జిల్లా యంత్రాంగం సూచించిన ధరలు కంటే ఎవరైనా ఎక్కువ తీసుకుంటే పోలీస్ లకి సంచారం ఇవ్వాలని తెలిపారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**నిర్మల్ బ్యూరో, జూన్02(,జనంసాక్షి)** కలెక్టరేట్లో మంగళవారం ఉదయం 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత జాతీయ జెండాను ఎగురవేశారు. . ఈ వేడుకలలో భాగంగా, ప్రభుత్వ విప్ జిల్లా ప్రగతికి సంబంధించిన సందేశాన్ని శాఖల వారీగా చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా నిర్మల్ జిల్లా అద్భుత ప్రగతి సాధిస్తుందని వివరించారు. పేదలకు ఎన్నో రకాల పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా మరింత అభివృద్ధి సాధించేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. మహిళా సంఘాలకు మంజూరైన 74 కోట్ల 93 లక్షల రూపాయల చెక్కును, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ కమిషన్ కు సంబంధించి 3 కోట్ల 94 లక్షల 91 వేల 512 రూపాయల చెక్కును అందించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ వేడుకల్లో భాగంగా పలువురు విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. వేడుకల అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఏఎస్పీలు సాయికిరణ్, ఉపేంద్ర రెడ్డి, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కు మార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యో గులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతతో సేవలందించిన కాజా నాజీముద్దీన్‌కు ఘన సన్మానం



**ముధోల్, జూన్ 02 (జనం సాక్షి)** నిర్మల్ జిల్లా ముధోల్ మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సుమారు ఆరున్నర సంవత్సరాలపాటు సీనియర్ అసిస్టెంట్‌గా నిబద్ధతతో సేవలందించిన కాజా నాజీముద్దీన్ కు మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. 6:30 సంవత్సరాలుగా సుదీర్ఘ సేవలందించిన ఈయన నిర్మల్ జిల్లాలోని నర్సాపూర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన సుదీర్ఘ సేవలకు గుర్తింపుగా ముధోల్, ఎంపీడీవో లవ్ కుమార్,మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్ తో పాటు పలువురు నాయకులు, మాజీ సర్పంచులు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అఫ్రోజ్ ఖాన్ మాట్లాడుతూ, "నాజీముద్దీన్ గారి సేవలు ఎనలేనివి, మరవలేనివనీ. ఆరున్నర ఏళ్లుగా ఆయన చూపిన నిబద్ధత, బాధ్యత, పేద ప్రజల పట్ల చొరవ ప్రతి అధికారికి ఆదర్శం. ఇలాంటి బాధ్యతాయుతమైన సిబ్బంది ప్రతి మండలంలో ఉంటే, అభివృద్ధి వేగంగా జరగడంతో పాటు ప్రభుత్వ పథకాలు పేదలకు అందుబాటులోకి వస్తాయి" అని కొనియాడారు. నాజీముద్దీన్ నూతన బాధ్యతల్లోనూ అదే ఉత్సాహంతో సేవలందిస్తారని ఆకాంక్షిస్తూ, హాజరైన అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక అధికారికి స్థానచలనం తప్పదని ఈయనలాగా బాధ్యతగా తన వృత్తిని సక్రమంగా నిర్వహించినట్లయితే తప్పకుండా ప్రజలు అభినందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సయ్యద్ ఖాలిద్, రువ్వి మాజీ సర్పంచ్ గౌతమ్, వార్డ్ మెంబర్ సంజీవ్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సిపిఐ పార్టీ ఘనంగా వేడుకలు



**తొర్రూరు, జూన్ 2 (జనం సాక్షి):** తొర్రూరు డివిజన్ లో తెలంగాణ రాష్ట్ర భారత కమ్యూనిస్టు పార్టీ ఆఫీసులోని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ తొర్రూర్ మండల కార్యదర్శి బంధు మహేందర్ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ జాతీయ పతాకనీ సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్‌లి ఆవిష్కరించి ఆవిష్కరించారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది విద్యార్థులు, యువకులు, ప్రజలు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేరేలా పాలకులు పనిచేయాలని కోరారు.అలాగే ప్రజా సమస్యల పరిష్కారం, ఉపాధి అవకాశాల కల్పన, పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధికి ప్రభుత్వం మరింత కృషి చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ అరుణ పథకాన్ని పట్టణ కార్యదర్శి ముదరబోయిన వెంకన్న ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శిలు ప్రబోయిన కిరణ్,గణపురం లక్ష్మణ్,మంగళ పెల్లి మల్లయ్య, మహేందర్,కుమారస్వామి యాకయ్య,తోట్టే కుమార్,పనకర కూమర్, వి.వెంకన్న, మహేందర్, రాజు,వీరన, జంగయ్య రమేష్,యాకన్నా లు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**నల్లబెల్లి, జూన్ 02 (జనంసాక్షి):** మండలంలోని అన్ని గ్రామాలలో తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ముప్పు కృష్ణ,, ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాస్, పోలీస్ స్టేషన్లో ఎస్సై సాయి ప్రసన్న కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భవ వేడుకలను ఘనంగా జరిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మాలోత్ చరణ్ సింగ్ , బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్, పిఎసిఎస్ కార్యాలయంలో మాజీ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్ రావు, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నాగెల్లి జ్యోతి జాతీయ జెండా ఎగురవేసి వేడుకలను ఘనం గా నిర్వహించారు. అన్ని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్ లు జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణఆవిర్భవేడుకలనుఘనంగా నిర్వహించారు.



# ప్రజా పాలనా ప్రగతి పాలన కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు




కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 02(జనంసాక్షి ):ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామపంచాయతీలలో, మున్సిపాలిటీ వార్డులలో సభలు నిర్వహించి సంబంధిత మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొనాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర డిజిపి సివి ఆనంద్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు ఎస్.పి.లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో ఈనెల 4, 6, 8, 10 తేదీలలో గ్రామపంచాయతీలలో, మున్సిపాలిటీ వార్డులలో సభలు నిర్వహించి సంబంధిత శాఖల అధికారులు హాజరు రావాలని తెలిపారు. ఆయాసభలలో కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక ఓటరు సమగ్ర సవరణ కార్యక్రమం ఉద్దేశాన్ని వివరించాలని, పర్యావరణం, అటవీ శాఖలపై చర్చించాలని, యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు, పోలీస్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో పనిచేసి వేగవంతం చేయాలని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువులు అందించేందుకు ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. సభలలో మహిళ రక్షణ, మాదకద్రవ్యాల నివారణ, రహదారి భద్రతపై ప్రజలకు వివరించాలని తెలిపారు. వచ్చే వర్షాకాలంలో గ్రామాలలో పారిశుధ్యం, మురుగు కాలువల శుభ్రత, ప్లాస్టిక్ వ్యర్థాల తరలింపు చేపట్టాలని, భారీ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాల జలమయమై ఇండ్లలోనికి నీరు చేరినట్లయితే నిరాశ్రయులకు వెంటనే పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తరలించాలని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రకృతి విపత్తుల ప్రతిస్పందన బృందాలను, రెస్క్యూ బృందాలను సిద్ధం చేసుకోవాలని, వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, ఎస్.పి. నితికా పంత్, జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్, ఆసిఫాబాద్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి హాజరయ్యారు. అనంతరం జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 335 గ్రామపంచాయతీలు, 2 మున్సిపాలిటీలలో 4 రోజులపాటు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సభలు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వచ్చే ఖరీఫ్ సీజన్ కు రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీలలో, మున్సిపాలిటీలలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వర్షాలు కురిసే సమయంలో నీరు నిలవ ఉండే ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతంగా పూర్తి చేయాలని, అదనగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 4 రోజులపాటు నిర్వహించే గ్రామ సభలు, వార్డు సభలకు సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటరు ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఉద్దేశాన్ని సభలలో వివరించాలని, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్య, వైద్య, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మున్సిపల్, నీటిపారుదల శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



ఖానాపూర్ జూన్ 02 జనం సాక్షి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుజాత రెడ్డి, మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ అంక మౌనిక, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ పడిగల భూషణ, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు జంగిలి శంకర్, తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు గౌరె గంగాధర్ లతోపాటు వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఆయా పార్టీల పట్టణ బాధ్యులు, ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వ ఉన్నతాధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. వేరువేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాలలో వివిధ పార్టీల బాధ్యులు, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్‌లో ఉత్సాహంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం - వివిధ కార్యాలయాల్లో పతాకావిష్కరణ



ముధోల్, జూన్ 02 (జనం సాక్షి) తెలంగాణ రాష్ట్ర 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని ముధోల్ మండల కేంద్రంతో పాటు పరిధిలోని వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలన్నీ జాతీయ పతాకాలతో అలంకరించబడి, అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నాయి. తహసీల్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీలత జాతీయ జెండా ఎగురవేయగా, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ లవ కుమార్, పోలీస్ స్టేషన్‌లో సీఐ జి. రవీందర్ నాయక్ పతాకావిష్కరణ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో షబానా ఎజాజ్ ఉద్దీన్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ సరోజని, విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి రమణ రెడ్డి జెండా వందనం నిర్వహించారు. అలాగే వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో శాస్త్రవేత్త డాక్టర్ కార్తీక్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో రచన, సామాజిక ఆసుపత్రిలో సూపరింటెండెంట్ అనిల్ జాదవ్, ఎస్సీ హాస్టల్‌లో వార్డెన్ గోదావరి, ప్రభుత్వ-ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాళ్లు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతం ఆలపించారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన వీరులను గుర్తు చేసుకుంటూ, తెలంగాణ అభివృద్ధికి కలిసి పనిచేస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు.

# సమ్మర్ క్యాంప్‌లో ప్రతిభ కనబరిచిన పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సన్మానం



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 02(జనంసాక్షి ):తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ హరిత దళం (ఎన్ జీ సి ) ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ఎంపికైన మూడు పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను జిల్లా కలెక్టర్ హరిత సోమవారం ఘనంగా సన్మానించారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐ డి ఓ సి )లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ ప్రధానోపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. సన్మాన గ్రహీతలు దెబ్బటి సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు, పీఎం శ్రీ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, బాబాసాగర్, విజయనిర్మల, ప్రధానోపాధ్యాయురాలు, పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెంచికల్పేట్, నటరాజు, ప్రధానోపాధ్యాయులు, పీఎం శ్రీ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, వాంకిడి, వీరందరికీ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమ్మర్ క్యాంప్‌లో పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ, నీటి వనరుల పరిరక్షణ, వ్యర్థాల నిర్వహణ, మొక్కల పెంపకం తదితర అంశాలపై విద్యార్థులు, ఉపాధ్యాయులు చేపట్టిన వినూత్న కార్యక్రమాలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ పాఠశాలలు జిల్లాలోని ఇతర విద్యాసంస్థలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతాభావాన్ని పెంపొందించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పర్యావరణ హిత కార్యక్రమాల ద్వారా హరిత తెలంగాణ లక్ష్య సాధనకు ప్రతి విద్యాసంస్థ తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ హరిత దళం జిల్లా కోఆర్డినేటర్, పర్యావరణ విద్య అంబాసిడర్ కటకం మధుకర్ పాల్గొని, సమ్మర్ క్యాంప్ విజయవంతానికి సహకరించిన ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యా యులు, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. జిల్లాలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను మరింత విస్తృతపం చేందుకు జాతీయ హరిత దళం నిరంతరం కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు జరిగిన ఈ సన్మాన కార్యక్రమం జిల్లాలోని విద్య, పర్యావరణ రంగాలకు నూతన ఉత్సాహాన్ని అందించిందని అధికారులు అన్నారు.

# దుర్గం లలితకు ఉత్తమ సేవా పతకం



బెల్లంపల్లి, జూన్ 2, (జనంసాక్షి)పోలీసు శాఖలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు సబ్ ఇన్స్పెక్టర్ దుర్గం లలితకు ఉత్తమ సేవా పతకం లభించింది. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామగుండం పోలీసు కమిషనరేట్ లో నిర్వహించిన కార్యక్రమంలో దుర్గం లలితకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఉత్తమ సేవా పతకాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమెను అభినందించారు. భవిష్యత్తులో అంకితభావంతో విధులు నిర్వహించాలని ఆమెకు సూచించారు. దుర్గం లలిత మంచిర్యాలలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సిసిఎస్) లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. దొంగతనం చేసిన కేసుల్లో దొంగలను పట్టుకొని రికవరీ చేసినందుకు, విధులు సక్రమంగా నిర్వహించినందుకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆమె సేవల్ని గుర్తించి ఉత్తమ సేవా పతకాన్ని అందించారు. గతంలో కూడా 2015 సంవత్సరంలో సేవా పతకాన్నీ అందుకున్నారు. తనను ఉత్తమ సేవా పతకానికి ఎంపిక చేసినందుకు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, సీఐ పోలీస్ ఉన్నతాధికారులకు, తోటి అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



బెల్లంపల్లి, జూన్ 2, (జనంసాక్షి)బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం ఆద్యంతం కోలాహలంగా సాగింది. ముందుగా భారత జాతీయ పతాకాన్ని ప్రిన్సిపాల్ ఎగురవేశారు. జాతీయగీతం జనగణమనతో పాటు రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆవిర్భావం ఎలా సాధ్యమైందో రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పౌరులుగా మనమందరం ఏం చేయాలో పలువురు వక్తలు వక్కాణించారు. స్వరాష్ట్ర ఫలాలు అందరికీ దక్కేలా ఎవరికి వారు బాధ్యులుగా, బాధ్యతగా వ్యవహరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు అందరికీ కూడా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, సూపరింటెండెంట్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

### కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత కిరణ్ కొమ్రెవార్ ఫైర్



**కుబీర్, జూన్ 2, (జనంసాక్షి):** కుబీర్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా అధికారులు, ప్రజలు స్మరించుకున్నారు.– ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తోంది కిరణ్ కొమ్రెవార్......కుబీర్ మండల కేంద్రంలోని తెలంగాణ చౌక్ వద్ద బీఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యుడు కిరణ్ కొమ్రెవార్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వరాష్ట్ర సాధనలోనూ, పదేళ్ల అభివృద్ధిలోనూ బీఆర్ఎస్ పాత్ర అద్వితీయమని కొనియాడారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎన్నిల అనిల్ పీరాజీ, పోషెట్టి, కాశీనాథ్, రమేష్, దత్తు, విఠల్, బాబు, భోజేందర్, రాజన్న, లింగన్న, మాదు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా 13వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**భీమిని జూన్ 2 జనం సాక్షి.** భీమిని మండలంలో 13వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని అధికారులు నాయకులు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామపం చాయతీలో సర్పంచులు మండల కేంద్రంలో అధికారులు జాతీయ పతాకాన్ని ఎగరవేసి జాతీయ గీతాలాపన చేశారు. 12 వసంతాలు పూర్తిచేసుకుని 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు తహసిల్దార్ కార్యాలయంలో నాయబ్ తాసిల్దార్ గోవర్ధన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గంగా మోహన్ పోలీస్ స్టేషన్లో ఎస్సు కోటేష్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు వెంకటస్వామి ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కిషన్ రావు సీనియర్ అసిస్టెంట్ కొండయ్య జూనియర్ అసిస్టెంట్ చిరంజీవి జిపిఓలు శ్రీనివాస్ శ్రీదేవి సూపరిండెంట్ వేణుగోపాల్ జూనియర్ అసిస్టెంట్ అవినాష్ అధికారులు నాయకులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పెద్దబోయిన శంకర్ ఆధ్వర్యంలో ఆవిర్భావ వేడుకలు



**తాండూర్, జూన్ 02( జనం సాక్షి)**మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజకవర్గం తాండూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పెద్దబోయిన శంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగఫలితంగానే ప్రత్యేక రాష్ట్ర సాధన సాకారమైం దన్నారు. గత పదేళ్ల పాలకుల తీరుతో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిపోయిందని విమర్శిం చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతున్నాయని, సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ పెద్దబోయిన శంకర్ మరియు మదారాం గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ ,ఉప సర్పంచ్ సూరం దామోదర్ రెడ్డి ,మాజీ జడ్పీటీసీ సాలిగామ భానయ్య ,మాజీ ఎంపీపీ మాస వెంకటస్వామి ,పుట్ట శ్రీనివాస్,మోమిన్ అలీ,నవీన్ పటేల్,ఇందురీ గట్టయ్య,తాండూరు 10 వ వార్డు సభ్యులు లింగమూర్తి,మదారాం వార్డు సభ్యులు భానేష్, మచుకురి సంతోష్,మాసడీ ప్రభాకర్, భీమారాజు కుమార్,జోగిరాల రమేష్,మైనార్టీ నాయకులు జావిద్ భాయ్,గౌస్ భాయ్,సాజిద్,కోరళ్ళ రాజు,చిన్న భీమయ్యా,మీసా శంకర్, లచ్చన్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

- తెలంగాణ అమరవీరులకు ఘనమైన నివాళులు
- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**ములుగు ప్రతినిధి,జూన్ 02(జనంసాక్షి).**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభసందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ లో నిర్వహించిన వేడుకలకు మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాట స్ఫూర్తి ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొంటూ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాలాపన చేసి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ఈ



సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో రేకుల ఇల్లు దగ్ధం



**నల్లబెల్లి, జూన్ 02(జనంసాక్షి):** ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో రేకులలో పూర్తిగా దగ్ధమైన సంఘటన మండలంలోని రంగాపురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. బాధితుడు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మీరాల పెద్ద సమ్మయ్య పనిమీద బయటికి వెళ్ళాడు. అదే సమయంలో ఇంట్లో నుండి పొగలు రావడంతో చుట్టుపక్కల వారు గుర్తించి సమాచారాన్ని సమ్మయ్య కు అందజేశారు. అతడు, గ్రామస్తులు కలిసి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించినప్పటికీ మంటలు అదుపులోకి రాలేదు. దీంతో ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఇంట్లో ఉన్న ఏడు క్వింటాళ్ల పత్తి, గృహోపకారాలు, ఇతర సామాగ్రి పూర్తిగా మంటల్లో తగలబడి పోయాయి. సుమారుగా రూ. 2 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్టు బాధితుడు బోరున విలపించాడు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అనంతరం బాధితున్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. పూర్తిగా ఇల్లు దగ్ధం కావడంతో బాధితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## ఉత్తమ ఉద్యోగులకు ఘన సత్కారం



**నడికుడ జూన్ 2 (జనం సాక్షి)** : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నడికుడ మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో నడికుడ మండలం చర్లపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో అత్యధిక పని దినాలు చేసి గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్న పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్ తాళ్లపల్లి ప్రభాకర్ లను తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అనంతరం ఎంపీడీవో రామకృష్ణ ఎంపీ ఓ మార్గవి రెడ్డి మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు ఏపీవో విద్యావతి మరియు సంబంధిత అధికారులతో కలిసి వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు అనంతరం మండలం లోని గ్రామాలలో ఉపాధి హామీ పనులలో అందరూ ముందంజలో సాగేలా ఉద్యోగులు ముందడుగు వేయాలని తెలియజేశారు అనంతరం పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ ప్రభాకర్ సన్మానించిన ఉద్యోగులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నడికుడ గ్రామ సర్పంచ్ మల హాల్ రావు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దురిశెట్టి చందు పలువురు రాజకీయ పార్టీల నాయకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## భూపాలపల్లి పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ అధికారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. రాష్ట్ర అభివృద్ధి, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని, సేవలందిస్తుందని తెలిపారు. తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఈ సందర్భంగా ఎస్పీ సేవా పతకాలు అందజేశారు. పోలీస్ సిబ్బందికి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, డిపిఓ సిబ్బంది, ఆర్ఐలు, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**స్టేషన్ ఘన్పూర్, జూన్ 02 ( జనం సాక్షి )** :బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్య కర్తలు కృషి చేయాలని మాజీ జెడ్పిటిసి మారపాక రవి పిలుపునిచ్చారు. జూన్ 2వ తేదీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ ఉప ముఖ్య మంత్రి డాక్టర్ రాజయ్య ఆదేశానుసారంతో మాజీఉపసర్పంచ్ గండి రాజు, ముక్కెర మహేందర్ ఆధ్వర్యంలో మన గ్రామం లో జాతీయ జెండా ఆవిష్కరణతో పాటు బీఆర్ ఎస్ పార్టీ జెండాను కూడా ఘనంగా ఆవిష్కరించ డం జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ జడ్పిటిసి మారపాక రవి మాట్లాడుతూ తెలంగా ణ రాష్ట్ర సాధనలో బీ ఆర్ ఎస్ పార్టీ పోషించిన చారిత్రాత్మక పాత్రను గుర్తు చేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం పార్టీ కోసం మన అందరం కలిసి పని చేయాలని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు మారబోయిన దశరథ, రొయ్యల సంపత్, మరబోయిన యకరాజు, రంగు రమేష్, గోవిందు సుదర్శన్, పులిగిల్ల రవీందర్, బాబు, గోవిందు అశోక్, ఒంటెల రాజిరెడ్డి, గండి భరత్,గాదరి రమేష్,పులిగిల్ల అనిల్, మారబోయి న రాజేష్, పులిగిల్ల రవి,ముక్కెర శేఖర్,నాగరాజ్, మారబోయిన రవితేజ తదిరదులు పాల్గొన్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం -జాతీయ పతాకావిష్కరణ



**తొర్రూరు ,జూన్ 2 (జనం సాక్షి ):** భారతీయ జనతాపార్టీ ( బీజేపీ) తొర్రూరు రూరల్ మండల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.తొర్రూరు మండలం లోని అమ్మాపురం గ్రామంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద బీజేపీ తొర్రూరు రూరల్ మండల అధ్యక్షుడు గట్టు రాంబాబు జాతీయ జెండాను ఎగురవేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన పోరాటం, త్యాగం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని తెలిపారు.తెలంగాణ ఉద్యమం లో ప్రతీ ఒక్క పౌరుడు వర్గం, వర్ణం ,కులం, మతం, ప్రాంతం, భాషా,లింగ బేధం లేకుండా అందరూ కలిసి సమిష్టిగా పోరాటం చేసి తెలంగాణా సాధించామని, బీజేపీ తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించింది అని,గల్లీ నుండి ఢిల్లీ వరకూ ఒకే మాట ఒకే బాట గా ఉండి పోరాటంలో పాల్గొని తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ఉద్యమం చేసిందని, పార్లమెంట్ లో బిల్లు పాస్ కోసం దేశ వ్యాప్తంగా ఉన్న బీజేపీ ఎంపీలతో కలిసి బిల్లుకి మద్దతు తెలిపి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు స్వప్నంసాకారం కావడంలో ముఖ్య భూమిక పోషించింది అని తెలిపారు.ఎందరో అమరవీరుల త్యాగాల పునాదులపై నిర్మితమైన తెలంగాణ లో గత పన్నెండు ఏళ్ళుగా తెలంగాణ అమరుల ఆశయాలు తుంగలో తొక్కి అమరుల ఆత్మ ఘోషించే విధంగా పాలన కొనసాగుతోంది అని తెలిపారు.ఉద్యమంలో ముందుండి కొట్లాడిన ఉద్యమ కారులు నేడు స్వరాష్ట్రం, స్వపరిపాలన లో ఎన్నో అవమానాలు ఎదుర్కొంటూ ఆదరణ కరువై దిక్కుతోచని స్థితిలో ఉన్నారని వారికి ధైర్యం భరోసా కల్పించాల్సిన పాలకులు నిర్లక్ష్యం చేయడం చాలా దురదృష్టకరం అని ఆవేదన వ్యక్తంచేశారు.కేవలం బీజేపీ తోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యం అవుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా నాయకులు అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, వార్డు సభ్యులు గంధం యాకమ్మ, పురాణపు బాబా మహేష్ , ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు గుండా సురేష్, బూత్ కమిటీ అధ్యక్షులు దొనుక శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మండల స్థాయి క్రికెట్ పోటీలు



**మంగపేట, జూన్ 02 (జనంసాక్షి)**మంగపేట మండల పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో గత వారం రోజులుగా ఉత్సాహభరితంగా సాగిన మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు మంగళవారంతో విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో మండలంలోని వివిధ గ్రామాల జట్లు హోరాహోరీగా తలపడ్డాయి. ఫైనల్ పోటీల అనంతరం విజేతగా నిలిచిన జట్లకు గ్రామ పెద్దలు బహుమతులను అందజేశారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ పోటీలో ప్రథమ బహుమతిని కమలాపురం జట్టు కైవసం చేసుకోగా ద్వితీయ బహుమతిని మంగపేట జట్టు కైవసం చేసుకుంది. అలాగే తృతీయ బహుమతి బొమ్మాయిగూడెం జట్టు కైవసం చేసుకున్నాయి. విజేతలకు గ్రామ పెద్దలు దామెర సారయ్య, కారుపోతుల నర్సయ్య, బెజ్జురి రజినీకాంత్, లోడే కృష్ణ, శ్రీను, నరేష్ ల చేతుల మీదుగా నగదు పురస్కారాలు (క్యాష్ ప్రైజ్), ట్రోఫీలను బహుమతిగా అందజేశారు. ఈ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాసిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ.. కోమటిపల్లి గ్రామంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అని క్రికెట్ ఆడటం వల్ల క్రీడాస్ఫూర్తి పెరగడమే కాకుండా, మంచి స్నేహసంబంధాలు బలపడతాయి అని అన్నారు. ముఖ్యంగా యువత ఆటల్లో రాణించడం వల్ల గ్రామానికి మంచి పేరు వస్తుంది అని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా యువకులు అన్ని క్రీడల్లో ముందుండాలని, గ్రామాభివృద్ధి కోసం మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ టోర్నమెంట్ విజయవంతం కావడానికి రాత్రింబగళ్లు శ్రమించిన మేనేజ్మెంట్ సభ్యులు చీకట్ల అజయ్, నానుభాల వినోద్, సోని, రాజేష్, మహేష్, బత్తిని రాఖీ, తాటి చరణ్ తదితరులను గ్రామ పెద్దలు, క్రీడాకారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, క్రీడా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలకు ఆర్థికంగా ఎదగడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత

**బచ్చన్నపేట మే 02 ( జనం సాక్షి):** సమాజంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా శక్తి ద్వారా మహిళ బలోపేతానికి సహకరిస్తుందని బచ్చన్నపేట సర్పంచ్ అల్వాల నరసింహా రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అల్వాల శిరీష ప్రశాంత్,మహిళా శక్తి రైతు సేవ కేంద్ర ప్రారంభోత్సవ మండల అగ్రికల్చర్ ఆఫీసర్ శరత్ చంద్ర ఏపీఎం రవి తో కలిసి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా శక్తి,రైతు అభివృద్ధికి బలం, మన భూమి మన సంపద మన భవిష్యత్తు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మహిళా సాధికారిక రాష్ట్రంగా నిలవాలని రైతులకు పంట సాగు విషయాల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రాజేష్, మాజీ సర్పంచ్ బాలకిషన్ గౌడ్, గౌతమి సంఘం అధ్యక్షురాలు అల్వాల సంపూర్ణ, సిపి కర్రే రాజు, సీసీలు మానేపల్లి నర్సింలు, యాదగిరి గ్రామ ఉపసర్పంచ్ బైరి రజిత వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు



## గ్రామ గ్రామాన రాష్ట్ర అవతరణ వేడుకలు




**టేకుమట్ల జూన్ 02 జనంసాక్షి** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని ఆయా గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆయా గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు అనంతరం ఆయా గ్రామాల సర్పంచులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించడానికి ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి కృతజ్ఞతలు తెలియజేశారు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నసంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు వివరిస్తూ ప్రతినిరుపెద కుటుంబానికి ఏదో ఒక సంక్షేమ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని వారు తెలియజేశారు ప్రతి నిరుపేద కుటుంబానికి రైతు భరోసా కల్యాణ లక్ష్మీ ఇందిరమ్మ ఇల్లు ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఉపసర్పంచులు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**హన్మకొండ ప్రతినిధి జూన్ 2 (జనం సాక్షి) :**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం హనుమకొండలోని ఐడీఓసీ కార్యాలయాల ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రవి, జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, కలెక్టర్ కార్యాలయ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం మరింత అంకితభావంతో పనిచేయాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న ఏపిఎం



**చెన్నారావుపేట, జూన్ 2 ( జనం సాక్షి ):** జిల్లా స్థాయి ఉత్తమ అవార్డును చెన్నారావుపేట ఏపిఎం తిలక్ కుమార్ గౌడ్ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదల చేతుల మీదుగా అందుకున్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని వరంగల్ ఖిలాకోటలో నిర్వహించారు. ఈ సందర్భంగా 2025– 26వ సంవత్సరంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ హెచ్డి విభాగం కింద ఉల్లాస్ అమ్మకు అక్షరమాల కార్యక్రమంలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాలలో భాగంగా ఏపిఎం తిలక్ కుమార్ అందించిన సేవలను గుర్తిస్తూ ప్రశంసా పత్రాన్ని అందించి అభినందించారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు, జిల్లా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అధికారులు, సిబ్బంది తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**నెక్కొండ, జూన్ 2 (జనం సాక్షి):** నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నెక్కొండ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాక ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. నెక్కొండ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, గ్ గ్రామపంచాయతీ సిబ్బంది కి సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ చేతుల మీదుగా సిబ్బందికి బ్లౌజులు మరియు జాప్రాన్లను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగం శ్రావణి, గ్రామపంచాయతీ ఈవో సదానందం, వార్డు సభ్యులు మెరుగు విజయ్, భూక్య రవికుమార్, కందిక ఉమ, యాట శ్రావణి, మోటం మౌనిక, మహద్ అమీర్, చల్లా విష్ణువర్ధన్, రావుల మధుకర్ రెడ్డి, దేవనబోయిన విజేందర్, రామరాపు శిరీష, కక్కెర్ల విజయ, ముద్రబోయిన శ్రీకాంత్, చొప్పరి జ్యోతి మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**చిట్యాల,జూన్ 02(జనం సాక్షి ):** తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చిట్యాల మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వసంతరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జయశ్రీ, పోలీస్ స్టేషన్‌లో సీఐ మల్లేష్,మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి, చిట్యాల గ్రామపంచాయతీలో సర్పంచ్ తౌటం లక్ష్మి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీ కార్యాలయాల్లో అధ్యక్షులు గూట్ల తిరుపతి, అల్లం రవీందర్, బుర్ర వెంకటేష్ గౌడ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సర్పంచులు జెండా వందనం నిర్వహించారు.

## రాష్ట్రంలోని థర్మల్ ప్లాంట్లలో కేటీపీపీ అగ్రగామి

### చీఫ్ ఇంజనీర్ శ్రీ ప్రకాష్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి)** :తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ (కెటిపిపి)లో మంగళవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ శ్రీ ప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఈ శ్రీ ప్రకాష్ మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. తెలంగాణలోని అన్ని థర్మల్ పవర్ ప్లాంట్లలో కేటీపీపీ అద్భుతమైన పనితీరు కనబరుస్తూ సరికొత్త రికార్డులు సృష్టించిందని గర్వంగా ప్రకటించారు. ఉద్యోగుల క్రమశిక్షణ, నిరంతర హార్డ్ వర్క్ వల్లే కేటీపీపీ ఈరోజు రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిచిందని, ఈ ఘనత సాధించడంలో అహర్నిశలు శ్రమించిన ప్రతి ఉద్యోగిని అభినందిస్తు న్నానని చెప్పారు. భవిష్యత్తులోనూ ఇదే పట్టుదలతో విద్యుత్ ఉత్పత్తిలో మరిన్ని మైలురాళ్లను అధిగమించాలి అని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో కేటీపీపీకి చెందిన అన్ని విభాగాల అధికారులు, ఇంజనీర్లు, అసోసియేషన్, యూనియన్ ప్రతినిధులు, కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టేకుమట్ల మండల కేంద్రంలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు



**టేకుమట్ల జూన్ 02 జనంసాక్షి** టేకుమట్ల మండల కేంద్రంలో ని తహసిల్దార్ కార్యాల యంలో తాహ సిల్దార్ స్వరూప రాణి టెంకాయ కొట్టి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాల పనచేశారు పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై అమూల్య తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగు రవేసి జాతీయ గీతాల పనచేసే గౌరవ వందన స్వీకరి ంచారు అనంతరం విద్యార్థులకు బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు అనంతరం వారు ఇరువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భ వించడానికి ఎందరో అమరవీరులు చేసిన త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవిం చింది అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్ అర్ ఐ సంతోష్ జి పి ఓ లు రెవెన్యూ శాఖ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య కానిస్టేబుల్ మహేందర్ మహిళా కానిస్టేబుల్లు పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కష్ట పడితే ఏదైనా సాధించవచ్చు



**గూడూరు,జూన్02(జనంసాక్షి ):** దేశ సేవకు అవకాశం కల్పి ంచే.. భారత ఆర్మీ అగ్నివీర్ లో ఉద్యోగాలను సాధించిన గూ డూరు మండలం అప్పరా జుపల్లి గ్రామానికి చెందిన గోగు కుమార్- స్వప్న దంప తుల ఇద్దరు కుమారులు( అన్న దమ్ములు) గోగు రణధీర్, పూర్ణచందర్ లను తండ్రి కుమార్ బాల్య స్నేహితులు మంగళవారం ఘనంగా సన్మానించారు.గూడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001-2002 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన కుమార్ లారీ నడుపుతూ తన ఇద్దరు కుమారులను కష్టపడి చదివించారన్నారు. ఆయన కష్టానికి ప్రతిఫలంగా ఇద్దరు కుమారులు భారత ఆర్మీ అగ్ని వీర్ లో ఉద్యోగాలు సాధించడం గర్వకారణమని సంతోషం వ్యక్తం చేశారు. ఈ అన్నద మ్ములు గ్రామీణ ప్రాంత యువతకు ఆదర్శంగా నిలుస్తారని,కష్టపడితే ఏదైనా సాధించవచ్చు అన్నారు. దేశ రక్షణ దళాల్లో ఉద్యోగాలు సాధించడం గౌర ప్రదమని పేర్కొన్నారు.

## వరికోల్ గ్రామస్తులు ఎంపీడీవో కు వినతి పత్రం



**నడి కూడ జూన్ 2 (జనం సాక్షి)** : నడికుడ మండలం వరికోలు గ్రామంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఫంక్షన్ హాల్ లో గ్రామస్తులు ఎలాంటి కార్యక్ర మాలు చేసుకోవాలన్న గ్రామ స్తులను అధిక డబ్బులు వసూలు చేస్తూ కొందరు ప్రబుద్ధులు నిలువు దోపిడీ చేస్తున్నారని మంగళవారం నడికుడ మండల పరిషత్ అభివృద్ధి అధికారికి వరి కోల్ గ్రామ ప్రజల వినతి పత్రం అందజేయడం జరిగింది అదేవిధంగా గ్రామంలో గ్రామ అభివృద్ధి కోసం ఏర్పాటు చేసుకున్న గ్రామపంచాయతీ భవనంలో ఎలాంటి తీర్మానాలు లేకుండా ఎవరి అనుమతి లేకుండా పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరిగింది. ఇలా ఎలాంటి అనుమతులు లేకుండా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రంథాలయాన్ని తొలగించి తగు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా గ్రామంలో ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఫంక్షన్ హాల్ కు సరసమైన రేటు కేటాయించాలని ఇష్టారాజ్యంగా వివరిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని గ్రామస్తులు తెలుగు చేశారు

## అనాథ, నిరాశ్రయ చిన్నారుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత



**ములుగు ప్రతినిధి,జూన్ 02(జనంసాక్షి).** అనాథ, నిరాశ్రయ చిన్నారుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు.మంగళవారం ములుగు జిల్లా గట్టమ్మ దేవాలయం సమీపంలో నూతనంగా నిర్మించిన బాలసదనం చిల్డ్రన్స్ హోమ్ భవనాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, అనాథలు, నిరాశ్రయులు, సంరక్షణ అవసరమైన చిన్నారులకు సురక్షితమైన వసతి,నాణ్యమైన విద్య, ఆరోగ్య సేవలు, మెరుగైన భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. చిన్నారుల సంక్షేమం, భద్రత, సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.అనాథ బాలలు, తల్లిదండ్రులకు దూరమైన చిన్నారులకు ప్రభుత్వ సంస్థలే కుటుంబ సభ్యులుగా నిలవాలని పేర్కొన్నారు. ప్రేమతో, ఆప్యాయతతో ఆదరించి ఉన్నత భవిష్యత్తు వైపు వారిని నడిపించాలని సూచించారు. బాలసదనాలు, కౌన్సెలింగ్ కేంద్రాలకు వచ్చే బాధిత మహిళలు, బాలికలతో అధికారులు, సిబ్బంది స్నేహపూర్వకంగా వ్యవహరించాలని మంత్రి ఆదేశించారు. తమ కుటుంబ సభ్యులకు కూడా చెప్పుకోలేని బాధలను సంక్షేమ కేంద్రాల్లో స్వేచ్ఛగా చెప్పుకునే వాతావరణం కల్పించాలని అన్నారు. బాధితుల్లో ఆత్మస్థైర్యం నింపి, జీవితంపై నమ్మకం పెంచి, స్వయం సమర్థులుగా తీర్చిదిద్దడం ప్రతి సిబ్బంది బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం



**పాలకుర్తి, జూన్ 02 (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరు దశాబ్దాల తెలం గాణ ప్రజల ఆకాంక్షను కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చింది నెరవేర్చిం దని అన్నారు. అనంతరం రాజీవ్ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ లావుడ్యా మంజుల, రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, మాజీ సర్పంచు వీరమనేని యాకాంతరావు, భాస్కర్, జల్గం కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. పాలకుర్తి గ్రామ పంచాయతీలో సర్పంచు కమ్మగాని విజయ. సొసైటీ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి. వ్యవసాయాధికారి కార్యాలయంలో రాధిక. దేవస్థానంలో ఈవో లక్ష్మీప్రసన్న ఎగురవేశారు.

## గిర్నిబావి లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వరంగల్ ప్రతినిధి, జూన్ 2 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గిర్నిబావి గ్రామపంచాయతీ ఆవరణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిర్ని బావి గ్రామ సర్పంచ్ శ్రీ పెండ్లి వెంకటేశ్వర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ ప్రత్యేకతను వివరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన అమర వీరులను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి, పరిశుభ్రత, పచ్చదనం పరిరక్షణ మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొబ్బల రాఘవరెడ్డి , వార్డ్ సభ్యులు చెల్పూరి సుజాత -గిరిప్రసాద్, బలభద్ర బాలాజి, గ్రామ పౌరులు పెంతల రమేష్, కొక్కారగొండ కట్టయ్య , పెండ్లి అనిల్, తుమ్మలపెల్లి రాజు ,పంచాయతీ కార్యదర్శి వేణుప్రసాద్ , గ్రామపంచాయతీ కారోబార్ ముస్కు రాజు సిబ్బంది , వివో అధ్యక్షులు అంగతి స్వప్న. పెండ్లి సుజాత గొర్రె రఘు, కస్తూరి కొమ్మాలు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..ఇద్దరికీ గాయాలు



**ములుగు/వెంకటాపూర్,జూన్02(జనం సాక్షి):** -వెంకటాపూర్ మండలం లోని పాలంపేట పరిధిలో నల్లగుంట క్రాస్ రోడ్ వద్ద కారు ఆక్సిడెంట్ సంభవించడం జరిగింది.ఈ యాక్సిడెంట్లో పూనం వీరస్వామి అనే వ్యక్తి మరణించడం జరిగింది.పాకాల కొత్తగూడెం మండలానికి సంబంధించిన గార్ల విలేజ్ గ్రామస్తుడైన పుణ్యం వీరస్వామి మరియు తన ఇద్దరు స్నేహితులైనటువంటి బానోతు సుధీర్ సింగ్ ఈసాల రవికుమార్ లతో కలిసి కాళేశ్వరంలో జరుగుతున్నటువంటి సరస్వతి అని పుష్కరాలకు వెళుతున్న క్రమంలో వారు ప్రయాణిస్తున్నటువంటి కారు నల్లగుంట క్రాస్ రోడ్ వద్దకు రాగానే అతివేగం వల్ల అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్నటువంటి చెట్టుకు ఢీకొని బోల్తాపడటం వల్ల అందులో ప్రయాణిస్తున్నటువంటి ముగ్గురు వ్యక్తులైనటువంటి పూణ్యం వీరస్వామి, బానోతు సుధీర్ సింగ్,ఈశాల రవికుమార్ లకు బలమైన గాయాలు తాగడం వల్ల 108 అంబులెన్స్ వాహనంలో ములుగు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ పూనం వీరస్వామి మరణించడం జరిగింది.వీరస్వామి తమ్ముడైనటువంటి పూనం అశోక్ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది.మృతుడికి భార్య మరియు ఇద్దరు పిల్లలు కలరు.

## సబ్సిడీపై రైతులకు జీలుగా విత్తనాలు పంపిణీ

**మహదేవపూర్ జూన్ 2 జనంసాక్షి.** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు 50% సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందించడం జరుగుతుందని. మంగళవారం రోజున మహదేవపూర్ డివిజన్ వ్యవసాయ శాఖ సహాయక సంచాలకులు రైతులకు జీలిగ విత్తనాలు పంపిణీ చేశారు. మహదేవపూర్ మండలంలోని రైతులకు జీలుగా విత్తనాలు 20 ,క్వింటాళ్లు. మలహర్రావు మండలానికి 50 ,క్వింటన్లు. మహమ్మద్ మండలంలో 25, క్వింటల్లు కాటారం మండలంలో 75, ఇంటర్నల్ జీలుగ విత్తనాలు మరియు 20, ఇంటర్లు జనుము అందజేయడం జరిగిందని అన్నారు. ఈ పచ్చి రొట్ట విత్తనాలు తొలకరిలో దుక్కి దున్ని తెల్లుకొని 45 రోజుల తర్వాత పూర్తి దశలో భూమిలో కలియ దున్నుకొనిఉన్నచో భూమి సారవంతం కావడమే కాక పంట దిగుబడులు పెరుగుతాయని చీడపీడల ఉధృతి తగ్గిం చడం వల్ల పెట్టుబడులు తగ్గుతుందని అన్నారు. అదేవిధంగా జిలుగ విత్తనాలు కావలసిన రైతులు పట్టా పాస్ పుస్తకం ఆధార్ కార్డు ప్రతితో తమ మండల వ్యవసాయ అధికారి కార్యాలయం సంప్రదించగలరని ఏడీఏ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసా య అధికారిని శ్రీజ,ఏ ఈ ఓ ధర్మేందర్, రైతులు పాల్గొన్నారు.



# చలో పాకాల కొత్త గూడా పోరు కేక భారీ బహిరంగ సభ



**నూగూర్ వెంకటాపురం జూన్ 2(జనం సాక్షి ):-**జిల్లా వెంకటాపురం మండలం కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ వెంకటాపురం మండల కమిటీ అత్యవసర సమావేశాన్ని తుడుం దెబ్బ ఉపాధ్యక్షులు కొడెం భరత్ కుమార్ అధ్యక్షతనలో నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తుర్స చంటి దొర మాట్లాడుతూ..ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు ఎదుర్కొంటున్న సమస్యలపై అలాగే అక్రమంగా ఎస్టీ జాబితాలో కొనసాగుతున్న లంబాడీలను ఎస్టీ జాబితా తొలగించాలని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో అక్రమ వడ్డీ వ్యాపారస్తులు 20 ఏళ్లగా ఆదివాసి రక్తం తాగుతూ నడ్డి విరుస్తున్న అక్రమార్కులపై ఉక్కు పాదం మోపేందుకు ఆదివాసి యువత సంసిద్ధంగా ఉండాలంటూ పిలుపునిచ్చారు.అడవి ని ప్రకృతిని రక్షించుకుంటూ తరతరాలుగా అస్తిత్వం కోసం పాలకులతో పోరాడుతూ జల్ జంగిల్ జమీన్ అని ఆదివాసి స్వయంపాలన కోసం రక్తం చిందించిన కొమరం భీమ్ లాగా ఆదివాసుల అస్తిత్వం కోసం తుడుం దెబ్బ చేస్తున్నా పోరాటంలో భాగం బాగా స్వాములు కావాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నాటికి 12 సంవత్సరాలు కావస్తున్న ఈ కాలంలో ఆదివాసి మనుగడ దిన దిన గండంగా మారుతుంది అన్నారు.రాజకీయ పాలకులు మారుతున్న ఆదివాసి బతుకులు మాత్రం మారడం లేదని అన్నారు.తెలంగాణ వచ్చాక ఆదివాసి ప్రాంతాలను ఆదివాసీలను ఆగం చేయడమే లక్ష్యంగా చేస్తున్న పాలక విధానాలను వ్యతిరేకంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దబ్బ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన పోరు కేక భారీ బహిరంగ సభకు జూన్ మూడో తారీఖున గుంజేడు ముసలమ్మ ప్రాంగణం జూనియర్ కాలేజీ గ్రౌండ్ మహబూబాబాద్ జిల్లా పాకాల కొత్తగూడా మండలం లో జరగనున్న ఆదివాసి పోరుకేక భారీ బహిరంగ సభకు ఆదివాసి యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని,వెంకటాపురం మండల అధ్యక్షుడు తురస చంటి దొర పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పూనెం చందు, సోడి శ్రీను,గౌరవ అధ్యక్షులు పాయం వెంకటేశ్వర్లు,సుక్రం పవన్, సిద్దు, మరియు ఆదివాసి యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బర్ల గూడెం పంచాయతీలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుక



**నూగూర్ వెంకటాపురం జూన్ 2(జనం సాక్షి ):-** తెలంగాణ అవతరణ దినోత్సవం అనేది తెలంగాణ అవతరణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ 2 న నిర్వహించే రాష్ట్ర అవతరణ పండుగ. ఈ రోజు హైదరాబాద్ తో పాటు రాష్ట్రం లో అన్ని జిల్లా ల్లో అవతరణ ఉత్సవాలు జరుగుతాయి. బర్ల గూడెం గ్రామ పంచాయతీ లో సెక్రటరీ కోరం భాగ్యరాణి ఆధ్వర్యంలో సర్పంచ్ ఆదిలక్ష్మి తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ ఆది లక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ అవతరించి నేటికీ 12సంవ త్సరాలు అయిందని అన్నారు. ఈ రోజు చాలా గొప్పగా చెప్పుకొదగిన రోజు అని కొనియాడారు. పరాయి పాలనా నుండి విముక్తి కల్గిన పరమ దినంఅని అన్నారు. ఎన్నో ప్రాణ త్యాగాలా వల్ల తెలంగాణ ని సాధించుకున్నామని అన్నారు.అనంతరం మిటాయిలు పంచుకొని జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. గ్రామ పంచాయతీ లో పండుగ వాతావరణం నెలకొందని ప్రజలు హార్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్స్, ఆశాలు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పదవి బాధ్యతలు చేపట్టిన నూతన ఉప ఖజనాధికారి కి సన్మానం

**మహదేవపూర్:జూన్ 2 (జనంసాక్షి):** ములుగు జిల్లాలో ఎస్ టి ఓ గా పనిచేసిన జి రాజేంద్ర ప్రసాద్ బదిలీపై మహదేవపూర్ ట్రెజరీ కార్యాలయాల్లో మంగళవారం రోజున ఉప ఖజానా అధికారిగా బాధ్యతలు చేపట్టినారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పి ఆర్ టి యు తెలంగాణ జిల్లా ప్రధాన కార్యదర్శి పసుల శంకర్ యుటిఎఫ్ జిల్లా బాధ్యులు జరుకుల రవీందర్, ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు ఎలెగంటి శరత్. ఉపాధ్యాయుల బాధ్యులు గురు సింగపూర్ణిమ ఐసిడిఎస్ జూనియర్ అసిస్టెంట్ చంద్రమౌళి. ఎంపీడీవో ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్. తిరుపతి. శాలువాతో సన్మానించారు.



## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

### అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ



**మల్హర్,జూన్ 02(జనంసాక్షి )**మండల కేంద్రమైన తాడిచర్లలోని హనుమాన్ జంక్షన్ లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హనుమాన్ సెంటర్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం టీయూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య మాట్లాడారు. దశాబ్దాల పోరాటాలు, అమరుల ఆత్మబలిదానాలు, కవులు-కళాకారుల శ్రమ వల్లనే తెలంగాణ సిద్ధించిందని వారు కొనియాడారు. అయితే, గత పాలకులు ఉద్యమకారులను విస్మరించి, తెలంగాణ కేవలం ఒక్కరి వల్లే వచ్చిందంటూ అహంకారంతో అమరులను అవమానించారని, అందుకే ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టియుఎఫ్ ఫోరం భూపాలపల్లి జిల్లా ప్రదాన కార్యదర్శి ముడితనపెల్లి ప్రభాకర్, ఫోరం మండల అధ్యక్షులు బూడిద సతీష్, బడితల వెంకటస్వామి, చొప్పరి బండారి పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికుల సంక్షేమమే లక్ష్యం



**తాండూర్, జూన్ 02( జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా : తాండూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలోని పారిశుద్ధ కార్మికులకు అవసరమైన పరిశుభ్రత పనిముట్లను అందజేశారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంచడంలో పారిశుద్ధ కార్మికుల సేవలు ఎంతో కీలకమని సర్పంచ్ తెలిపారు. వారి శ్రమ, అంకితభావాన్ని గుర్తిస్తూ పనిలో సౌలభ్యం మరియు భద్రత కల్పించేందుకు ఈ పనిముట్లు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రతి వీధి, కాలనీ శుభ్రంగా ఉండేలా గ్రామపంచాయతీ చర్యలు తీసుకుం టోందని తెలిపారు. పారిశుద్ధ కార్మికుల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని సర్పంచ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు



**నల్లబెల్లి, జూన్ 02 (జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమకారుల పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డదని సర్పంచ్ కస్తూరి విజయలక్ష్మి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలంలోని లెంకాలపెల్లి గ్రామంలో మలిదశ ఉద్యమకారులు ఆకుల సాంబారావు, మామిండ్ల పెద్ద ఐలయ్య, మామిండ్ల చిన్న ఐలయ్య లను గ్రామపంచాయతీ పాలకమండలి మంగళవారం ఘనంగా సన్మానించారు. ముందుగా గ్రామ పంచాయితీ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేసి తెలంగాణ ఆవిర్భా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయక ఉద్యమ పోరాటాలు చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమ పోరాటాలను గల్లీ నుంచి ఢిల్లీ వరకు తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రం వచ్చేవరకు పోరాడిన వారిలో గ్రామానికి చెందిన ఉద్యమకారులు ఉండడం గర్వించదగ్గ విషయమని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మెనీఫెస్టోలో పొందుపరిచిన విధంగా తెలంగాణ ఉద్యమకారులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కస్తూరి రవీందర్, ఉప సర్పంచ్ కొలిపాక పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, డీలర్ సదయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగి గా అవార్డు అందుకున్న లైన్మెన్ అన్వర్ పాషా




**స్టేషన్ ఘన్పూర్, జూన్ 02 ( జనం సాక్షి ) :**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా నియోజకవర్గ కేంద్రంలోని సబ్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న లైన్మెన్ మహమ్మద్ అన్వర్ పాషా ఉత్తమ ఉద్యోగి గా ప్రశాంశ పత్రం తో పాటు అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకేంద్రంలోని విద్యుత్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఎన్పిడీసీఎల్ సీఎండి కర్ణాటి వరుణ్ రెడ్డి చేతులమీదుగా మంగళవారం స్టేషన్ఘన్పూర్ లైన్మేన్ మహమ్మద్ అన్వర్ పాషా ఉత్తమ ఉద్యోగి గా అవార్డుతో పాటు 2026 సంవ త్సర ప్రశాంశ పత్రం అందుకున్నారు.ఈ సందర్భం గా అన్వర్ పాషా మాట్లాడుతూ ఈ గుర్తింపుతో నా బాధ్యత మరింత పెరిగింది, సౌంస్థకు రుణపడి ఉంటానని, ఇప్పటినుండి మరింత కష్టపడి రెట్టిం పు ఉత్సాహంతో పనిచేస్తూ సౌంస్థ అభివృద్ధికి నావంతు కృషి చేస్తాను,భగవంతునికృపతోపాటు అందరి ఆశీస్సులు ఉండాలని అన్నారు. తాను చేస్తున్న పనిని గుర్తించిఈఅవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఇక నుండి మరింత బాధ్యతగా పనిచేసి ఉన్నతాధికారుల ప్రశాంశలు పొందుతానని అన్నారు. తనకు ప్రశాంశ పత్రం అందజేసిన ఎన్పిడీసీఎల్ సీఎండి కర్ణాటి వరుణ్ రెడ్డికి,ఉత్తమసేవా ప్రశంసా పత్రం రావడానికి చొరవచూపిన ఎస్ఈ ఆపరేషన్ జనగాం (టీజి ఎన్పిడిసీఎల్) చెరుకు సంపత్ రెడ్డి కి, డిఈ ఘన పూర్ బి సారయ్య కి, ఏడిఈ పాల్వాయి రణధీర్ రెడ్డి కి,నాకు ఉత్తమ సేవా ప్రశంసాపత్రం రావడాని కి కృషి చేసిన అధికారులకు,నాయకులకు కృతజ్ఞ తలుతెలిపారు .న పెద్దలకు, తోటి సోదర,సోదరీమణులకు ప్రతీ ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవా దాలు తెలిపారు.

## మండల కేంద్రంలో ఘనంగా తెలంగాణ దినోత్సవం

**కాటారం జూన్ 2 (జనం సాక్షి ):** కాటారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాల అవుతున్న తెలంగాణ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ దోచుకోవడం దాచుకోవడం అనే సిద్ధాంతాన్ని తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఈ దోపిడీని పారదూలాలయని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కోరుచున్నారు. కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు 100 రోజుల్లో చేస్తామని గద్దెనెక్కిన రేవంత్ సర్కార్ 2028లో ఆప్ కి భారత్ తెలంగాణ బిజెపి సర్కార్ నరేంద్ర మోడీ గారి పరిపాలనలో డబ్బులు ఇంజన్ సర్కార్ రావాలని తెలంగాణ ప్రజలు కోరుచున్నారు. ఈరోజు కాటారం మండల కేంద్రంలో జెండా ఎత్తి స్వీటు పంపించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమంలో ఫిలిం సెన్సార్ బోర్డు నెంబర్ దుర్గం తిరుపతి నేత మాజీ మండలాధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి , బండ మల్లారెడ్డి , జిల్లెల్ల శ్రీశైలం యాదవ్, బొంతల రవీందర్ ముదిరాజ్ మంత్రి సునీల్ , వార్డు నెంబర్ కొండ రాములు బొడ్డు ఆశయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.



# నూతన ఇంద్రమ్మ ఇళ్ల గృహప్రవేశం



**తాండూర్, జూన్ 02( జనం సాక్షి)**మంచిర్యాల జిల్లా : బెల్లంపల్లి నియోజవర్గం తాండూర్ మండలంలో తాండూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ముడిమడుగుల సురేష్ తాండూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. శ్రీనివాస్, తాండూర్ ఈవో డి.దివాకర్, కాంగ్రెస్ పార్టీ తాండూర్ మండల అధ్యక్షులు ఎండి ఈసా మాజీ ఎంపీపీ సిరంగి శంకర్ ఉప సర్పంచ్ కుమ్మరి సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీలో నూతన ఇంద్రమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ పెట్టం విష్ణు కళ్యాణ్ (6వ వార్డ్ మెంబర్), ఎండి జుబేర్ (యూత్ జనరల్ సెక్రటరీ, 7వ వార్డ్ మెంబర్), సింగారావ్ శ్రీధర్ (టౌన్ ప్రెసిడెంట్, 9వ వార్డ్ మెంబర్), 5వ వార్డ్ మెంబర్ పుల్గం శ్రీకాంత్, 1వ వార్డ్‌మెంబర్ పురంశెట్టి అరుణ్, 12వ వార్డ్ మెంబర్ రేండ్ల అశోక్ శిరీష, 13వ వార్డ్ మెంబర్ వేణు, నాయకులు ముష్క సాగర్, పెద్దబోయిన రాజేశం, సంఘర్ష మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణను సాధించిన ఘనత కేసీఆర్ దే



**రామకృష్ణాపూర్, జూన్ 02 (జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గోడిసెల సంధ్యారాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ నాయకులు డాక్టర్ రాజారమేష్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో కేసిఆర్ సచ్చుడో అనే నినాదంతో ఆమరణ దీక్ష చేపట్టి చావు నోట్లో తలపెట్టి ఆనాడు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఘనత కేవలం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. దశాబ్దాల కల నెరవేరిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అణగారిన వర్గాలకు సంక్షేమ ఫలాలు కేసీఆర్ అందించారని గుర్తుచేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో రాష్ట్ర ఏర్పాటుకు అడ్డుపడినటువంటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అర్హత లేదన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు అరిగోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆవిర్భావ వేడుకల్లో పట్టణ అధ్యక్షుడు కంబగోని సుదర్శన్ గౌడ్, తాజా, మాజీ కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన ఖానాపూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు



**ఖానాపూర్ రూరల్ జూన్ 2 (జనం సాక్షి ):** న్యాయవాదుల భద్రత, పరిరక్షణ కోసం చట్టాన్ని అమలు చేసినందుకు సోమవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఖానాపూర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ, న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు మరియు వారి విధి నిర్వహణకు భద్రత కల్పించేందుకు ఈ చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. న్యాయవాదుల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మట్టేరి రాజశేఖర్,ఏజిపి అసిఫ్ అలీ,రాజురా సత్యం,బక్కశెట్టి కిషోర్, వెంకట్ మహేంద్రశివ కుమార్,షబ్బీర్ పాషా షేక్ ఖదీర్,నరేంద్రనాథ్,భూమి రవి,వి.రాజశేఖర్,ఆర్.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

టేకుమట్ల జూన్ 02 జనంసాక్షి టేకుమట్ల మండల కేంద్రంలోతెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో కోటగిరి సతీష్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. అమరుల త్యాగాలు, సోనియా గాంధీ చారిత్రాత్మక నిర్ణయం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైందని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండల ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో భాగంగా పరస్పరం ఒకరికి ఒకరు మిఠాయిలు తినిపించుకుని, సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండ శ్రీకాంత్. మండల ఉపాధ్యక్షుడు మాదం



కొమురయ్య. ప్రధానకార్యదర్శి బండి రవి. జిల్లా నాయకులు కత్తి సంపత్. గునిగంటి మహేందర్. టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి మండల నాయకులు పోలుదాస రి రాజేశం. ఎలబోయిన రాజేందర్. కోయ్యల చిరంజీవి. బొళ్ళు సరోత్తం రెడ్డి. కోరే చందు. వరికెల కిస్టరావు. కౌడగాని నవీన్. దాసరి కుమార స్వామి. తిప్పనవేన బాలయ్య. అంబాల రమేష్. నునేటి రమేష్. అంబాల పైడి. మండల యూత్ అధ్యక్షుడు కొల్గురి అనిల్. యూత్ నాయకులు బందేల మనోజ్. రాంబాబు. రమేష్. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అరి గోస పడుతున్న పట్టించుకోని అధికారులు - సిపిఎం



**బచ్చన్నపేట జూన్ 2 ( జనం సాక్షి):** రైతులు రెండు నెలల నుంచి కల్లాలలో వడ్లు పోసి లారీలు రాక అరిగోస పడుతున్నారని ఏఐకేఎస్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో రైతు సంఘం మండల సమావేశం రావుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బెల్లంకొండ వెంకటేష్ మాట్లాడుతూ లారీలు రాక గ్రామాలలో ఇంకా సగానికి పైగా వడ్ల రాశులు ఉన్నాయని అన్నారు. రైతులు అరిగోస పడుతున్న ఏ ఒక్క అధికారి అయినా స్పందించకపోవడం చాలా బాధాకరం అని ఇప్పటికే కల్లాలలో వడగలుపులకు తాడిపత్రిలు చినిగిపోయి కొట్టుకపోవడం జరుగుతుందని వచ్చేది వానకాలం బస్తాలలో వడ్లు నాని పోయే ప్రమాదం ఉంది కనుక అధికారులు స్పందించి మిల్లులను సందర్శించి కళ్ళల్లో ఉన్న వడ్లను తొందరగా కొనుగోలు చేసి రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అన్నారు. అధికారులు స్పందించని యెడల రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తాడెం రాములు. మిన్నలపురం ఎల్లయ్య. గుండా రవి. బోదాసుసుధాకర్. రామగళ్ళ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఆకాంక్షల సాధన బీజేపీతోనే సాధ్యం: రితేష్ రాథోడ్

**నిర్మల్ టౌన్, జూన్2,(జనంసాక్షి)** తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా బీజేపీ నిర్మల్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ ముఖ్య నేతలు, కౌన్సిలర్లు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. జెండావిష్కరణ అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పోరాటం, రాష్ట్ర ఔన్నత్యం గురించి ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లుకు తొలి ఓటు వేసిన మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ సేవలను, తెలంగాణ ప్రజల గుండెల్లో చిన్నమ్మగా నిలిచిన స్వర్గీయ సుష్మా స్వరాజ్ కృషిని స్మరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని, అమరవీరుల త్యాగాలకు న్యాయం జరిగి తెలంగాణ అభివృద్ధి చెందాలంటే బీజేపీకి అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు.



# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**మంగపేట జూన్ 02 (జనంసాక్షి)**మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ప్రజలు, అధికారులు, రాజకీయ నాయకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రముఖ కూడళ్లలో జాతీయ జెండాను ఎగురవేసి, తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. వారి ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి సొంతింటి కల సాకారం

## భోసర సర్పంచ్ సుభాస్



**బజార్ హత్నూర్ జూన్ 02 జనం సాక్షి :-**మండలంలోని భోసర గ్రామంలో కంజె సంధ్యారాణి రామ్ దంపతులకు ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తికావడంతో నూతన గృహ ప్రవేశ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సుభాస్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి పేద కుటుంబం సొంత ఇంటిలో సంతోషంగా జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు పేదల సంక్షేమమే తమ ప్రధాన ధ్యేయమని సర్పంచ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రసాద్ , వార్డ్ సభ్యులు దత్తాత్రి , పరశురామ్ , మధుకర్ , శివాజీ , ప్రభాస్ , గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువకులు, గ్రామస్థులు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


కాసిపేట మండలం దేవాపూర్‌లో బీజేపీ ఆధ్వర్యంలో వేడుకలు


సారంగాపూర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వేడుకలు


కాసిపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండావిష్కరణ


నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో జెండావిష్కరణ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కావ్య


బాసరలో..


నెన్నల్‌లో..


శ్రీరాంపూర్ ఏరియా పరిధి సేవాభవన్‌లో వేడుకలు


బజార్‌హత్నూర్ మండలం దేగామ గ్రామంలో..


టేకుమట్ల, వెంకట్రావుపల్లి, పశు వైద్యశాలలో వేడుకలు


గోవిందరావుపేట : 5వ బెటాలియన్‌లో వేడుకలు


గూడూరు అటవీ కార్యాలయంలో..


గూడూరు తహసీల్దార్ కార్యాలయంలో..


గూడూరు జీపీ కార్యాలయంలో..


మహదేవాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..


కురవి మండలం రాజోలు ఉన్నత పాఠశాలలో..


గోవిందరావుపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..


స్టేషన్ ఘన్‌పూర్‌లో జూనియర్ సివిల్ జడ్జ్ శివలీల ఆధ్వర్యంలో..


మల్హర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..


నెక్కొండలో జెండావిష్కరణ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే..


రంగసాయిపేటలోని ఎంజేపీ కాలేజీలో..



## ముధోల్ జడ్పీ బాలికల పాఠశాలలో బడి బాట

**ముధోల్, జూన్ 2 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ముధోల్ ఎంపీపీఎస్ గర్ల్స్ స్కూల్‌లో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేసి, 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు జడ్పీ బాలికల సెకండరీ పాఠశాలలో ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫారంలు అందుబాటులో ఉన్నాయని తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగి కుప్పల గంగాధర్ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుంచి కనీసం ఒక బాలిక పాఠశాలలో చేరేలా చూడాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు.

## ఉద్యమాలు, త్యాగాలు, బలిదానాల ఫలితమే తెలంగాణ

### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి, జూన్ 2, (జనంసాక్షి) :** సుదీర్ఘ ఉద్యమాలు, త్యాగాలు, ఆకాంక్షలు, అమరవీరుల బలిదానాల ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. మంగళవారం ఆయన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనేది ఎన్నో ఏళ్ల ఉద్యమాలు, త్యాగాలు, ఆకాంక్షలు, అమరవీరుల బలిదానాల ఫలితమని తెలిపారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులు, విద్యార్థులు, ఉద్యోగులు, మేధావులు, అమరవీరుల త్యాగాలను తెలంగాణ సమాజం ఎప్పటికీ మరువదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి అన్ని రంగాల్లో పురోగతి సాధిస్తూ దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శక పాలన, ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు. మాజీ కేంద్ర మంత్రి కాకా వెంకటస్వామి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారని, తెలంగాణ సాధనకు ఆయన చేసిన కృషి అపారమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దిశగా జాతీయ స్థాయిలో మద్దతు కూడగట్టడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమైందని గుర్తుచేశారు. తెలంగాణ సాధనలో వారు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ బాబు, వైస్ చైర్మన్ రాగంశెట్టి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు బండి ప్రభాకర్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అవతరణ దినోత్సవ వేడుకలు

కూడిన పాలన అందిస్తూ ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణ పునర్నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఐక్యత, సౌభ్రాతృత్వంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు. అనంతరం ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, మున్సిపాలిటీ చైర్ పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆసియా షాహిన్, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఇంటి కలను సాకారం చేసేందుకే ఇందిరమ్మ ఇల్లు



**నెరడిగొండ, జూన్2 (జనంసాక్షి) :** మండలంలోని చిన్న బుగ్గా రాం, పటపడి తండా గ్రామాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను గ్రామ సర్పంచ్ చంపత్ రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజలకు సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబం ఈ పథకం ద్వారా లబ్ధి పొందాలని కోరారు. సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రత, గౌరవం కల్పిస్తుందని పేర్కొన్నారు.

## ఎండోమెంట్ సెల్ నిర్మల్ జిల్లా కన్వీనర్‌గా కందుల హరీష్



**నిర్మల్ టౌన్, జూన్2 (జనంసాక్షి) :** భారతీయ జనతా పార్టీ ఎండోమెంట్ సెల్ నిర్మల్ జిల్లా కన్వీనర్ గా నిర్మల్ పట్టణంలోని చింతకుంట వాడ కాలానికి చెందిన కందుల హరీష్ ని నియమించినట్లు బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం కందుల హరీష్ ని రితేష్ రాథోడ్ శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో నిర్మల్ జిల్లా ఎండోమెంట్ కన్వీనర్ నియమించినందుకు బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డికి, నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**నిర్మల్ బ్యూరో, జూన్ 2 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాల యంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు అధికారులు, సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుని వారి సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, డీఎస్పీలు, ఏఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం బహిరంగ సభ పై నిరాశ వ్యక్తం చేసిన అసిఫాబాద్ ఎమ్మెల్యే

● సమస్యలు దృష్టికి తీసుకువెళ్తానని అవకాశం ఇవ్వలేదు

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 02(జనంసాక్షి ):** కొమరం భీమ్ జిల్లా కేంద్రంలోని ఆసిఫాబాద్ శాసన సభ్యురాలీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సభకు అధ్యక్షత వహించాల్సిన నన్నే మాట్లాడనివ్వకుండా అవమానించారు అని,ఒక ఆదివాసీ మహిళా ఎమ్మెల్యేపై ముఖ్యమంత్రి చూపిన ఈ వైఖరి అత్యంత బాధాకరం అని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం వారి నీవాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సభలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వకుండా ప్రోటోకాల్‌ను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. సభ సాక్షిగా సమస్యలు లేవనెత్తితే ఏం జవాబు చెప్పాలో అర్థం



కాకనే సీఎం నాకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని అన్నారు. జిల్లా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని ప్రయత్నిస్తే అడ్డుకున్నారని, ఇది తనను మాత్రమే కాకుండా మొత్తం ఆదివాసీ సమాజాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. 'నేను ఆరు గ్యారెంటీల గురించి అడగడానికి వెళ్లలేదు అని,మా ప్రజల కష్టాలు చెప్పడానికి వెళ్లాను అని,గుండి బ్రిడ్జి, లక్మాపూర్ బ్రిడ్జి, వట్టివాగు ప్రాజెక్టు, కేబీ ప్రాజెక్టు, మెడికల్ కాలేజీ, తాగునీటి సమస్యలు, రోడ్ల దుస్థితి గురించి మాట్లాడాలని అనుకున్నాను అని అన్నారు. కానీ మాట్లాడనివ్వలేదు' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు చెప్పే అవకాశం కూడా లేకపోతే అలాంటి పదవులు ఎందుకు అని,అందుకే బాధతో సభ మధ్యలో నుంచి వెళ్లిపోయాను అని కోవ లక్ష్మి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.చివరగా ప్రజల కోసం పోరాడటం ఆపను అని,జిల్లా సమస్యల పరిష్కారం కోసం ఎంతవరకైనా వెళ్తాను అని,బీఆర్ఎస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుంది అని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఆకాష్,వైస్ చైర్మన్ అహ్మద్, సింగల్ విండో చైర్మన్ అలిబిన్ హైమద్, సర్పంచ్ పోచయ్య, కౌన్సిలర్లు బాలకృష్ణ, నాగుబాయ్, పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్, టౌన్ అధ్యక్షుడు హైమద్, నాయకులు నిసార్ ,అశోక్ ,సాయి, కాసిం ,రవి, రాజ్ కుమార్ , అన్వార్ , నారాయణ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## విరిగిన విద్యుత్ స్తంభం.. 8 నెలలుగా రైతుల అవస్థలు

**బజార్‌హత్నూర్, జూన్ 02 (జనంసాక్షి) :** మండలంలోని డేగా ఫీడర్ పరిధిలో కొల్హారి శివరాం,గాండ్ల స్వామి చేను వద్ద ట్రాన్స్ఫార్మర్ సమీపంలోని విద్యుత్ స్తంభం విరిగి ఎనిమిది నెలలవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. విద్యుత్ సిబ్బందికి పలుమార్లు విన్నవించినా స్పందన లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంట్రాక్టర్ లను సంప్రదించగా.. సిమెంట్ వచ్చాకే పనులు చేస్తామని చెబుతున్నారని రైతులు వాపోతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరచూపి ఈ సమస్యకు పరిష్కారం చూపాలని రైతులు కోరుతున్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

● ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్




**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 02(జనంసాక్షి ):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ విచ్చేశారు. తదనంతరం సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన తర్వాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రజా ప్రభుత్వం అన్ని రంగాలలో రాష్ట్రం ప్రగతి పథంలో శరవేగంగా అభివృద్ధికి కృషి చేస్తూ దేశంలోనే తలమానికంగా ఉంటుందని అన్నారు. కొమరం భీమ్ జిల్లాలో మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమం కింద మొత్తం 8782 ఇండ్లు మంజూరు అయ్యాయని, ఒక్కో ఇంటికి 5 లక్షల రూపాయలు పూర్తి సబ్సిడీ ఇప్పటివరకు జిల్లాలో పూర్తిస్థాయిలో 428 ఇండ్లు పూర్తి చేయబడినవి అని, మంజూరైన ఇండ్లలో 7412 ఇండ్లు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయని అన్నారు. గృహజ్యోతి కార్యక్రమం కింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తుందని అన్నారు. కొమరం భీమ్ జిల్లాలో ఇప్పటివరకు 83138 జీరో బిల్లులు జారీ చేయడం జరిగిందని అన్నారు.

## సేవా పథకం అందుకున్న ఏఎస్ఐ పాపయ్య



**వరంగల్ ఈస్ట్, జూన్ 02 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా మంగళవారం సుబేదారి ఏఎస్ఐ పాపయ్య సేవా పథకాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డిఏఎస్ఐపాపయ్యనుఅభినందించారు. 1990 నుండి పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న పాపయ్య 36 సంవత్సరాలుగా తాను చేస్తున్న సేవకు గాను ఈ సేవా పథకం లభించింది. తనకు సేవా పథకం వచ్చినందుకు ఏఎస్ఐ పాపయ్య సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్, అధికారులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం

● ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్..



**మహబూబాబాద్ ప్రతినిధి జూన్ 2 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర గీతం ఆలాపనతో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ, అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై వివరించారు. ఈ సందర్భంగా రెండో దశ ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. అంతకుముందు కోర్టు సెంటర్‌లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ప్రభుత్వ విప్, ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే నృత్యాలు, గేయాలు ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్, డీఎఫ్‌వో విశాల్ బత్తుల, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, ఇంచార్జి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జడ్పీ సీఈవో పురుషోత్తం, ఆర్డీవో క్రిష్ణవేణి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు జ్యోతి, జిల్లా రెవెన్యూ అధికారి నాగలక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ అధికారి జి దేశిరామ్ నాయక్, డిపిఆర్ఓ రాంప్రసాద్ వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీరాంపూర్ లో నార్కోటిక్ డాగ్‌తో విస్తృత తనిఖీలు



**మంచిర్యాల ప్రతినిధి జూన్ 2 (జనంసాక్షి) :** గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని శ్రీరాంపూర్ ఎస్ఐ శ్రీ సంతోష్ కోరారు. మంగళవారం నాడు నార్కోటిక్ టీమ్, నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ , పోలీసు సిబ్బంది కలిసి శ్రీరాంపూర్ బస్ స్టాండ్ ప్రాంగణం,బస్ స్టాండ్ పరిసర ప్రాంతాలు,ద్విచక్ర వాహనాల పార్కింగ్ స్థలం,ఆటో స్టాండ్, సమీపంలోని హోటళ్లు,పాన్ షాపులు తదితర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా ప్రయాణికుల సామాను,బస్ స్టాండ్ ఆవరణతో పాటు పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

## ఉద్యమ వీరుల త్యాగాలే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి పునాది

● ఎమ్మెల్యే అనీల్ జాదవ్



**నిర్మల్, జూన్ 2:(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను బోథ్ ఎమ్మెల్యే అనీల్ జాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్యమ సమయంలో జైలు శిక్షలు అనుభవించిన వారు, పోలీసుల లాఠీ దెబ్బలు ఎదుర్కొన్న వారు, వివిధ రూపాల్లో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన కార్యకర్తలను ప్రత్యేకంగా గుర్తించి శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కె,రాం కిషన్ రెడ్డి, అయ్యాన్నగారి రాజేందర్,గంద్రత్ రమేష్,భూషన్ రెడ్డి, అక్రమ్,, ఉద్యమకారులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దివ్యాంగులకు సన్మానం



**కౌటాల జూన్ 02(జనం సాక్షి) :** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు దివ్యాంగులను సన్మానించడంతో దివ్యాంగులు సంతోషం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని స్వయం సహాయక సంఘం కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం జాతీయ జెండాను ఏ పి యం వినేష్ రావు ఆవిష్కరించారు. అనంతరం దివ్యాంగులు అనిల్, రాజేష్, హిరామన్ లను శాలువాతో సన్మానించారు.ప్రత్యేక మైన రోజు మమ్మల్ని గుర్తించి సన్మానించడం ఆనందంగా ఉందని వారు తెలిపారు. అనంతరం ఎంపిడిఓ కోట ప్రసాద్ ను ఐ కే పి కార్యాలయంలో మహిళ సంఘం సభ్యులు, సిబ్బంది సన్మానించి స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో సీ సీ లు సంధ్య, రాజమణి, కుసుమ, శంకర్, విలాస్, శ్యాం రావు, కంప్యూటర్ ఆపరేటర్ గీత, అకౌంటెంట్ తిరుపతమ్మ, మహిళ సంఘం అధ్యక్షురాలు కుసుమ, కోశాధికారి, కృష్ణవేణి, కార్యదర్శి కవిత పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**పాలకుర్తి, జూన్ 02 (జనంసాక్షి)** మండలంలోని వల్మిడి, ముత్తారం గ్రామాల మధ్య నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మంగళవారం సందర్శించి పరిశీలించారు. పనుల వివరాలను మండలంలోని వల్మిడి, ముత్తారం గ్రామాల మధ్య నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణ పనులను ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి మంగళవారం సందర్శించి పరిశీలించారు. పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో ఎలాంటి అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పార్టీ పరువు తీసేస్తున్న పట్టణ ప్రెసిడెంట్..?

- ఆవిర్భావ వేడుకలు ఏ కార్యాలయంలో చేస్తున్నట్టు..?
- ఫోటోలు చూసి నివ్వెరపోతున్న జనం

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు పార్టీ పరువు తీసేలా కార్యక్రమాలు నిర్వహించడం స్థానికంగా చర్చకు దారి తీసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. కాగా, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ టిబిజికెఎస్ కార్యాలయం ముందు కార్యక్రమం నిర్వహించిట్లుగా ఫోటోలు కనిపిస్తుండడం, ఆ ఫోటోలు సోషల్ మీడియాలో పోస్టు చేయడం చర్చకు తెర లేచింది. టిబిజికెఎస్ పేరు కనిపించకుండా ఫోటోలు దిగాల్సి ఉండగా, అవేమి పట్టించుకోలేదు.



కనీసం ఆ పేరును కట్ చేయకుండా సోషల్ మీడియాలో పోస్టు కావడం సొంత పార్టీలో విమర్శలకు తావిస్తోంది. బీఆర్ఎస్ పార్టీ అనుబంధ టిబిజికెఎస్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తెలంగాణ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాడా..? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.. ఇప్పటికే అనేకసార్లు తప్పిదాలు జరిగినా పార్టీ అధినేతలు నిమ్మకుండి పోయారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుని ఎంతో ఉత్సాహంతో ఉన్న సమయంలో కౌన్సిలర్లలో చీలికలు ఏర్పడే విధంగా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి. పార్టీ అధిష్టానం నియమించిన చైర్మన్ ను తొలగించేందుకు కుట్రపన్నినట్లుగా అప్పట్లో విమర్శలు వినిపించాయి. అందులో భాగంగా చైర్మన్ ప్రమాణ స్వీకారం రోజున పనిగట్టుకుని మరో కార్యక్రమం నిర్వహించగా పార్టీ పెద్దలు వార్నింగ్ ఇచ్చారు. అయినా అనేక తప్పిదాలు చేస్తూ పార్టీ పరువు పోయే పనులు జరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి మరి.



## మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలి

- ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి

పాలకుర్తి, జూన్ 02 (జనంసాక్షి) : మహిళలు ఆర్థికాభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం మహిళా శక్తి రైతు సేవా కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ముత్తారం గ్రామంలో మహిళా శక్తి రైతు సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అభివృద్ధి చెందేందుకు ఆర్టీసీ బస్సులను కూడా ఇస్తుందని అన్నారు. ముఖ్యంగా మహిళా శక్తి క్యాంటీన్లను కూడా అం దచేసినట్లు తెలిపారు. అదే విధంగా పెట్రోల్ బంక్లను కూడా ప్రభుత్వం మహిళా సంఘాలకే ఇస్తుందని గుర్తు చేశారు. వ్యవసాయానికి సంబందించిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో బస్సులను కూడా ఇస్తుందనే అన్నారు. ముఖ్యంగా మహిళా శక్తి క్యాంటీన్లను కూడా అందజేసినట్లు తెలిపారు. అదే విధంగా పెట్రోల్ బంక్లను కూడా ప్రభుత్వం మహిళా సంఘాలకే ఇస్తుందని గుర్తు చేశారు. వ్యవసాయానికి సంబంధించిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా ఈ సేవా కేంద్రాలు పని చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో లావుడ్యా మంజుల, రాపాక సత్యనారాయణ, భూమ రంగయ్య, కుమారస్వామి, యాకాంతరావు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

జంగిటి విద్యనాథ్

బచ్చన్నపేట జూన్ 2 (జనం సాక్షి): కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉండి కంటికి రెప్పలా చూసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా నాయకులు జంగిటివిద్యనాథ్ అన్నారు. మంగళవారం మండలంలోని బసిరెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ కుమారుడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతోపాటు నాయకులు గుర్రం బాలరాజు. బాబు. దత్తు నరేష్. ఎండి మసూద్ తదితరులు ఉన్నారు.

## ట్రాక్టర్ యజమానులతో తాసిల్దార్ సమావేశం

మొగుళ్ళ పల్లి జూన్ 2 (జనంసాక్షి) : మొగుళ్లపల్లి మండలం లోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం / ఇతర అవసరాల కొరకు ఇసుక నడిచే ట్రాక్టర్ యజమాను లతో తహసీల్దార్ కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఇసుక నడిచే ట్రాక్టర్ యజమానులు ట్రాక్టర్ యొక్క రిజిస్ట్రేషన్ పేపర్, ఇన్సూరెన్స్ పేపర్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ పేపర్ లను తీసుకు వచ్చి తహసీల్దార్ కార్యాలయం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి రిజిస్ట్రేషన్ చేయకుండా ఇసుక నడిపితే అట్టి ట్రాక్టర్ ను సీజ్ చేయడం జరుగుతుంది. ఇసుకను భూపాలపల్లి నియోజకవర్గం పరిధిలో మాత్రమే పోయాలి, ఉదయం 7 ల తరువాతే ట్రాక్టర్ లో ఇసుక లోడ్ చేయాలి, ఎలాంటి అనుమతి లేని వాహనాలలో ఇసుక తరలిస్తే కేసు నమోదు చేయడం జరుగుతుంది. జిల్లా యంత్రాంగం నిర్దేశించిన ప్రకారం ఒక ఇసుక ట్రాక్టర్ ఖరీదు గోరుకొత్తపల్లి మండల పరిధిలోని గ్రామాలకి 4,000, రేగొండ మండలానికి 3,500, చిట్యాల మండలానికి 2,200, భూపాలపల్లి మండలానికి 3,500, ఘనపూర్ మండలానికి 3,500, టేకుమట్ల మండలానికి 2,000, మొగుళ్ళపల్లి మండలానికి 2,000లుగా నిర్ణయించారు.

## స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

వరంగల్ ప్రతినిధి, జూన్ 2 (జనంసాక్షి): గుజరాత్ రాష్ట్రంలోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వరంగల్ నగరంలోని ఆరెకటిక పరపతి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వరంగల్ నగరంలోని రంగసాయిపేట ఆరెకటిక పరపతి సంఘం ఆధ్వర్యంలో గుజరాత్ యాత్ర చేపట్టారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గుజరాత్ లోని నర్మదా నదీ తీరంలో గల 546 అడుగుల సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహాన్ని సందర్శించారు. వల్లభాయ్ పటేల్ విగ్రహానికి నివాళు లు అర్పించారు. నిజాం నిరంకుశ పాలనను అంతం చేసి హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం వల్లే తెలంగాణ ప్రాంత ప్రజలు స్వాతంత్ర్యం పొందారని అందుకే వల్లభాయ్ పటేల్ ను గాడ్ అఫ్ తెలంగాణ గా అభివర్ణిస్తారని కుల సంఘం నాయకులు అన్నారు. ప్రపంచంలోని అద్భుతమైన కట్టడాలలో స్టాచ్యూ ఆఫ్ యూనిటీకి ప్రత్యేకత ఉందని అన్నారు. భారతీయులంతా ఐక్యతతో దేశ భక్తిని



చాటడమే ఉక్కుమనిషి వల్లభాయ్ పటేల్ కి మనం ఇచ్చే నిజమైన నివాళి అని కొనియాడారు తెలంగాణ ప్రజలు పటేల్ ను ఎప్పుడు మరవరని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు రావుల బాలరాజు, రావుల నవీన్, రాజకుమార్, ప్రవీణ్, గోగికర్ నాగరాజు, గోగికార్ వేణు, సంతోష్, శ్రీకాంత్,రావుల నరేష్, సురేష్, మహేష్, పున్నం రాజు,గంగాధర్,ఆన్ కార్ అశోక్, రమేష్, రావుల హరీష్, అఖిల్, విరాట్ 150 మంది సభ్యులు పాల్గొన్నారు..

## ఉద్యోగులకు బదిలీలు సహజం

గూడూరు,జూన్02(జనంసాక్షి): ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని గూడూరు ఎస్టిఓ ఎండీ రఫీ అన్నారు.గూడూరు మండల కేంద్రంలోని ఎస్ టి ఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న చొక్కారపు నర్సంపేట కు బదిలీ కావడంతో మంగళవారం గూడూరు తహసీల్దార్ నిమ్మతోట నాగ భవాని, డిప్యూటీ తహసీల్దార్ కోమల, గూడూరు ఎస్టిఓ ఎండీ రఫీ, కార్యాలయ సిబ్బంది కలసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ



ఉద్యోగులకు బదిలీలు సహజమేనని,అయన సీనియర్ అసిస్టెంట్ గా ఎంతో మంది ఉద్యోగులకు వారి సేవలను అందించారని కొనియాడారు. ఈకార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వచ్చేది బిఆర్ఎస్.. పోయేది కాంగ్రెస్

- నేను చేసిన అభివృద్ధే
- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్



దోర్నకల్. జూన్ 2 (జనం సాక్షి) : మహబూబాబాద్ జిల్లా ,దోర్నకల్: రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ నడుస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఆక్షేపించారు.అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజా సమస్యలను పక్కదారి పట్టించుటకు మసిబూసి మారేడుకాయ చేస్తుందని ఆరోపించారు.మంగళవారం తెలంగాణ అవతరణ దినోత్సవం పురస్కరించుకొని బిఆర్ఎస్ కార్యకర్తల సహకార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అధికారి యంత్రాంగం పార్టీలకతీతంగా పనిచేయాలని వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు.తన హయాంలో జరిగిన అభివృద్ధి ఫలాలను అనుభవిస్తున్నారని తెలిపారు.ములకలపల్లి బ్రిడ్జ్, ఆనకట్టలు,చెక్ డ్యాములు,చెరువులు తెగిపోయి రెండున్నర ఏండ్లు గడిచిన స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని ఆరోపించారు.బిఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని ఎవ్వరు అధైర్య పడవద్దు అని భరోసానిచ్చారు. సొసైటీ చైర్మన్ బిక్షం రెడ్డి మన్నెగూడెం సొసైటీ వైస్ చైర్మన్ మన్మధరావు. మాజీ ఎంపిటిసి మధుసూదన్, మాజీ ఎంపీపీ బాలు నాయక్,మార్కెట్ మాజీ చైర్మన్ విద్యాసాగర్,పుర కౌన్సిలర్లు శరత్, రాము, చిలుకోడు సర్పంచ్ రాయల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బోస్ వెంకన్న. పాండు నాయక్. వెంకట్రావు. రామనబోయిన రాజు. పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ ఠాగూర్, కాడెం ప్రశాంత్,కొర్ని సంతోష్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఏటూరు నాగారం, జూన్ 02 (జనం సాక్షి) : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా, ఈరోజు ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ లెనిన్ వత్సల్ టోప్పో, ఐఏఎస్ ఐటీడీఏ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దానికి ముందు,



యూనిట్ అధికారులతో కలిసి స్వాతంత్ర్య సమరయోధుల ఫోటోలకు నివాళులర్పించి, జాతీయ పతాకాన్ని ఎగురవేసి, అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత సమావేశ మందిరంలో అధికారులు, సిబ్బందితో ముచ్చటించి, అందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్(టీడబ్ల్యు) డి. జనార్దన్, స్టాటిస్టికల్ ఆఫీసర్/అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం. రాజ్‌కుమార్, డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ & హెల్త్ ఆఫీసర్(ఏ) డా. కె. క్రాంతి, డిప్యూటీ తహసీల్దార్ కార్యాలయం, ఎస్‌డిసి ఎ. అనిల్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం కె. లింగు, ఆఫీస్ మేనేజర్ వి. శ్రీనివాస్, అకౌంట్స్ మేనేజర్ కె. నర్సింగ్, పిఐఎంఎ కోఆర్డినేటర్ కె. ప్రభాకర్, జియాలజిస్ట్ క్యూ. కిషోర్, బాలికా అభివృద్ధి అధికారి శ్రీమతి పి. సుగుణ, స్పోర్ట్స్ ఆఫీసర్ శ్రీమతి శ్యామలత, అసిస్టెంట్ అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ వాగ్యా, ఎన్‌హెచ్‌ఎం ప్రాజెక్ట్ మేనేజర్ ఆర్. మహేందర్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.